"మధురమైన పిల్లలూ - పిల్లలైన మీ సేవ చేయడానికి తండ్రి వచ్చారు, మీరు కూడా తండ్రి సమానముగా అయి అందరి సేవ చేయండి"

ప్రశ్న:- బ్రహ్మాబాబాకు కలిగే ఏ ఆలోచనకు, శివబాబా వెయిట్ ఎండ్ సీ (వేచి చూడండి), చింత చేయకండి అని అంటారు?

జవాబు:- బాబాకు ఆలోచన కలుగుతుంది - సమయము చాలా సున్నితముగా అవుతూ ఉంది, పిల్లలు అవినాశీ జ్ఞాన రత్నాలను తీసుకునేందుకు తండ్రి వద్దకు రావాల్సే ఉంటుంది, మరి ఇంతమంది పిల్లలు వచ్చి ఎక్కడ ఉంటారు, ఎన్ని ఇల్లులు కట్టించాల్సి ఉంటుంది అని. శివబాబా అంటారు - వెయిట్ ఎండ్ సీ (వేచి చూడండి). కల్పక్రితం ఎలాగైతే వచ్చి ఉన్నారో, అలాగే వచ్చి ఉంటారు. నీవు చింతించకు, నీవు కేవలం చదువుకుంటూ ఉండు, మన్మనాభవ. నీవు కర్మాతీతముగా అయ్యే పురుషార్థము చేయాలి.

పాట:- మిమ్ములిన్ పొంది మేము...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. డ్రామా యొక్క ప్రతి రహస్యాన్ని తెలుసుకుని ఏ విషయము గురించి చింతించకూడదు. చదువును చదువుకుంటూ ఉండాలి. మన్మనాభవగా ఉంటూ కర్మాతీతముగా అయ్యే విషయము పట్ల శ్రద్ధ వహించాలి. స్వయాన్ని సతోప్రధానముగా తయారుచేసుకోవాలి.
2. ఆత్మలమైన మనము శివబాబా సంతానము, పరస్పరము సోదరులము. శివబాబా నుండి వారసత్వాన్ని తీసుకుంటున్నాము. ఈ సంతోషములో ఉండాలి.

వరదానము:- ఆంతరిక స్వరూపములో స్థితులై స్వయము యొక్క మరియు బాబా యొక్క గుప్త రూపాన్ని ప్రత్యక్షము చేసే సత్యమైన స్నేహీ భవ

ఏ పిల్లలైతే సదా ఆంతరిక స్థితిలో మరియు ఆంతరిక స్వరూపములో స్థితులై అంతర్ముఖులుగా ఉంటారో, వారు ఎప్పుడూ ఏ విషయములోనూ చిక్కుకోలేరు. పాత ప్రపంచము, సంబంధాలు, సంపద, పదార్థాలు ఏవైతే అల్పకాలికంగా మరియు ప్రదర్శనామాత్రంగా ఉన్నాయో, వాటిని చూసి మోసపోలేరు. ఆంతరిక స్వరూపము యొక్క స్థితిలో ఉండటము ద్వారా స్వయము యొక్క శక్తిస్వరూపము ఏదైతే గుప్తముగా ఉందో అది ప్రత్యక్షమైపోతుంది మరియు ఈ స్వరూపము ద్వారానే బాబా ప్రత్యక్షత జరుగుతుంది. ఇటువంటి శ్రేష్ఠ కార్యాన్ని చేసేవారే సత్యమైన స్నేహీలు.

స్లోగన్:- నిశ్చయము మరియు జన్మసిద్ధ అధికారము యొక్క గౌరవములో ఉన్నట్లయితే ఆందోళన చెందరు.

అవ్యక్త ప్రేరణలు

సదా హర్షితంగా ఉండేందుకు మీ నేచర్‌ను సరళంగా చేసుకోండి, సహనశీలురుగా అవ్వండి

స్వచ్ఛత కూడా సరళతకు గుర్తు. ఎంత సరళత ఉంటుందో, అంత స్వచ్ఛత ఉంటుంది, అందుకే అందరినీ తమవైపుకు ఆకర్షితము చేస్తారు. ఎప్పుడైతే తమ స్వభావాన్ని సరళముగా చేసుకుంటారో, అప్పుడే సత్యత మరియు స్వచ్ఛత కూడా ఉంటాయి. సరళ స్వభావము కలవారు బహురూపిగా కూడా అవ్వగలరు. ఇటువంటి సరళ స్వభావము కలవారు సదా హర్షితముగా ఉంటారు మరియు సర్వులను ఆకర్షిస్తారు.

23-06-26 ప్రాతఃమురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

**"మధురమైన పిల్లలూ - మీరు మహాన్ సౌభాగ్యశాలురు ఎందుకంట
→ భగవంతుడు మీకు ఎటువంటి చదువును చదివిస్తున్నారంటే,
ఈ చదువును ఇప్పటివరకు ఏ ఋషులు-మునులు కూడా చదువుకోలేదు"**

ప్రశ్న:- డ్రామా యొక్క ఏ రాతను పిల్లలైన మీరు తెలుసుకున్నారు కానీ ప్రపంచములోని మనుష్యులకు తెలియదు?

జవాబు:- ఈ రుద్ర జ్ఞాన యజ్ఞము నుండి వినాశ జ్వాల ప్రజ్వలితమైందని మీకు తెలుసు. ఇప్పుడు మొత్తం పాత ప్రపంచమంతా ఇందులో స్వాహా అయిపోతుంది. ఈ రాతను ఎవ్వరూ తప్పించలేరు. ఇది ఎటువంటి అశ్వమేధ అవినాశీ రుద్ర జ్ఞాన యజ్ఞమంటే, ఇందులో మొత్తం సామాగ్రి అంతా స్వాహా అవుతుంది, ఇక మళ్ళీ మనము ఈ పతిత ప్రపంచములోకి రాము. దీనిని ఈశ్వరుని రాత అని అనరు, డ్రామా యొక్క రాత అని అంటారు.

పాట:- ముఖాన్ని చూసుకో ప్రాణీ...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. సుఖధామానికి వెళ్ళేందుకు తమ స్వభావాన్ని దైవీ స్వభావముగా తయారుచేసుకోవాలి. డ్రామా ఆదిమధ్యాంతాల రహస్యాన్ని బుద్ధిలో ఉంచుకుని హర్షితముగా ఉండాలి. అందరికీ ఇదే రహస్యాన్ని అర్థం చేయించాలి.
2. స్వరాజ్యాన్ని తీసుకునేందుకు ఈ అనంతమైన యజ్ఞములో జీవిస్తూనే తమ తనువు, మనసు, ధనములను స్వాహా చేయాలి. తమదంతా కొత్త ప్రపంచము కోసం ట్రాన్స్ఫర్ చేసుకోవాలి.

**వరదానము:- తమ మస్తకము ద్వారా మూడవ నేత్రపు సాక్షాత్కారాన్ని చేయించే
సత్యమైన యోగీ భవ**

స్మృతిచిహ్నాలలో యోగీ మస్తకముపై మూడవ నేత్రాన్ని చూపిస్తారు. సత్యమైన యోగీ పిల్లలైన మీరు కూడా మీ మస్తకము ద్వారా మూడవ నేత్రాన్ని సాక్షాత్కారము చేయించేందుకు సదా బుద్ధి ద్వారా ఒక్క బాబా సాంగత్యములో ఉండండి. ఒకటి బాబా, రెండు మనము, మూడవవారెవరూ ఉండకూడదు. ఎప్పుడైతే ఇటువంటి స్థితి ఏర్పడుతుందో అప్పుడు మూడవ నేత్రము యొక్క సాక్షాత్కారము జరుగుతుంది. ఒకవేళ బుద్ధిలోకి మూడవవారెవరైనా వచ్చినట్లయితే మూడవ నేత్రము మూసుకుపోతుంది. అందుకే సదా మూడవ నేత్రము తెరవబడి ఉండాలి. దీని కోసం మూడవవారెవ్వరూ ఉండకూడదు అన్నది గుర్తుంచుకోండి.

**స్లోగన్:- ప్రశ్నచిత్తులుగా అవ్వడము అనగా
ఆందోళన చెందడము మరియు ఆందోళన పరచడము.**

అవ్యక్త ప్రేరణలు

సదా హర్షితంగా ఉండేందుకు మీ నేచర్‌ను సరళంగా చేసుకోండి, సహనశీలురుగా అవ్వండి

ఎవరు ఎటువంటి కర్మలు చేస్తారో, దాని అనుసారముగానే వారికి పేరు కూడా వస్తుంది. కర్మలు ఒకవేళ శ్రేష్ఠముగా ఉన్నట్లయితే, శ్రేష్ఠమణి అన్న పేరు వస్తుంది. శ్రేష్ఠమణిగా అయ్యేందుకు మనసు, వాణి, కర్మలలో సరళత మరియు సహనశీలత, ఈ రెండు గుణాలు అవసరము. ఒకవేళ సరళత ఉండి సహనశీలత లేకపోయినా కూడా శ్రేష్ఠము కారు, అందుకే సరళత మరియు సహనశీలత, రెండూ కలిపి ఉండాలి.

24-06-26 ప్రాతఃమురళి ఓంశాంతి 'మాతేశ్వరి" రివైజ్-1957 మధువనం

"ఈ కర్మక్షేత్రములో కర్మ అనాది అయినటువంటిది, మీరు కర్మను వదలకూడదు కానీ కర్మయోగిగా అవ్వాలి"

- ఈ సృష్టి కర్మల పొలము, ఇక్కడ ప్రతి మనుష్యాత్మ తమ-తమ పాత్రను పోషిస్తున్నారు, ఇందులో పరమాత్మునికి కూడా పాత్ర ఉంది, కానీ వారు ఆత్మల వలె జనన-మరణాలలోకి రారు.
- వారిని సర్వశక్తివంతుడు అని కూడా అంటారు. అన్నిటికంటే శక్తివంతమైన పని ఆత్మలను మాయ బంధనము నుండి విడిపించటము మరియు కొత్త ప్రపంచము యొక్క అంటు కట్టడము, అందుకే వారిని ఇంగ్లీష్‌లో హెవెన్లీ గాడ్ ఫాదర్ అని అంటారు.
- భగవంతుడు సత్యము అన్నదానికి కల అర్థమేమిటంటే, భగవంతుడే వచ్చి అన్ని విషయాల సత్యతను తెలియజేసారు. భగవంతుడు సత్యము అనగా భగవంతుడు మాత్రమే సత్యాన్ని తెలియజేస్తారు, వారిలోనే సత్యత ఉంది, అందుకే వారిని నాలెడ్జఫుల్ అని అంటారు.
- కేవలం మీరు మీ కర్మలను పవిత్రముగా ఎలా తయారుచేసుకోవాలి అన్న జ్ఞానాన్ని నేను తెలియజేస్తాను. కనుక కర్మలను పవిత్రముగా చేసుకోవాలే కానీ కర్మలను విడిచిపెట్టకూడదు. కర్మ అయితే అనాది అయినది. ఈ కర్మక్షేత్రము కూడా అనాది అయినది.
- మన యోగములో మనం కేవలం మన స్వ స్వరూపములో స్థితి అయ్యి సుఖ స్వరూపులుగా అవుతాము. మన మనసు సహితముగా అన్ని కర్మేంద్రియాలను కంట్రోల్ చేసి ఏకాగ్రచిత్తులై ఈశ్వరీయ సుఖ స్వరూపులుగా అవుతాము, దాని కోసం యోగము చేసే సమయాన్ని పర్సనల్‌గా ఫిక్స్ అయి ఉంటుంది. కేవలం వ్యక్త విషయాలతో సంబంధాన్ని తెంచి అవ్యక్త సంబంధముతో బంధాన్ని జోడించి ఉంచుకోవాలి, అప్పుడు స్మృతి సహజమైపోతుంది.

వరదానము:- బాప్‌దాదాల తోడు ద్వారా మాయను దూరం నుండే మూర్ఛితము చేసే మాయాజీత్, జగత్జీత్ భవ

ఏ విధముగా బాబాకు స్నేహులుగా అయ్యారో, అలా బాబాను సహచరునిగా చేసుకున్నట్లయితే మాయ దూరం నుండే మూర్ఛితమైపోతుంది. మీతోనే తింటాను, మీతోనే కూర్చుంటాను, మీ ద్వారానే ఆత్మను సంతోషరచుకుంటాను అని ప్రారంభములో ఏదైతే ప్రతిజ్ఞ చేశారో, అదే ప్రతిజ్ఞ అనుసారముగా మొత్తం దినచర్యలో ప్రతి కార్యాన్ని బాబాతో కలిసి చేయండి, అప్పుడు మాయ డిస్టర్బ్ చేయలేదు, అది అంతమైపోతుంది. అందుకే సహచరుడిని సదా తోడుగా పెట్టుకోండి. ఆ తోడు యొక్క శక్తితో మరియు మిలనములో మగ్నమై ఉండటం ద్వారా మాయాజీతులుగా, జగత్జీతులుగా అయిపోతారు.

స్లోగన్:- మీ ఉన్నతమైన వృత్తి ద్వారా ప్రవృత్తిలోని పరిస్థితులను మార్చివేయండి.

అవ్యక్త ప్రేరణలు

సదా హర్షితంగా ఉండేందుకు మీ నేచర్‌ను సరళంగా చేసుకోండి, సహనశీలురుగా అవ్వండి

అవ్యక్త స్థితి రూపీ దర్పణాన్ని స్వచ్ఛముగా మరియు స్పష్టముగా చేసుకునేందుకు సరళత, శ్రేష్ఠత మరియు సహనశీలత - ఈ మూడు విషయాలపై అటెన్షన్ పెట్టండి. ఒకవేళ ఈ మూడింటిలోనూ ఏ ఒక్కదానిలో లోటు ఉన్నా ఆ దర్పణముపై కూడా ఆ లోటు అనే మరక కనిపిస్తుంది, అందుకే ఏ కార్యము చేసినా అందులో సాధారణత కనిపించకూడదు. సాధారణతను శ్రేష్ఠతలోకి మార్చండి, ప్రతి కార్యములోనూ సహనశీలతను మరియు వాణిలో సరళతను ధారణ చెయ్యండి, అప్పుడు సేవలో సఫలత కనిపిస్తుంది.

25-06-26 ప్రాతఃమురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - పావనముగా అయ్యేందుకు ఒకే ఒక ఉపాయము - తండ్రి స్మృతి, స్మృతి విషయములో చేసే శ్రమయే అంతిమములో పనికొస్తుంది"

ప్రశ్న:- సంగమములో ఏ తిలకాన్ని దిద్దుకున్నట్లయితే స్వర్గ రాజ్యము యొక్క తిలకము లభిస్తుంది?

జవాబు:- సంగమములో ఈ తిలకాన్ని దిద్దుకోండి - ఆత్మనైన నేను బిందువును, నేను శరీరాన్ని కాదు. లోలోపల ఇదే అభ్యాసాన్ని చేస్తూ ఉండండి - నేను ఆత్మను, నేను తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకోవాలి. బాబా కూడా బిందువు, నేను కూడా బిందువును. ఈ తిలకముతో స్వర్గ రాజ్యము యొక్క తిలకము ప్రాప్తిస్తుంది. బాబా అంటున్నారు - నేను గ్యారెంటీ ఇస్తున్నాను, మీరు స్మృతి చేసినట్లయితే, అర్ధకల్పము కోసం ఏడవడము నుండి విముక్తులైపోతారు.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. బయటి వ్యర్థమైన ఆలోచనలను వదిలి, ఏకాంతములో కూర్చుని స్మృతి విషయములో శ్రమించాలి. ఉదయాన్నే లేచి విచార సాగర మంథనము చేయాలి మరియు తమ చార్టును చూసుకోవాలి.
2. ఎలాగైతే భక్తిలో దాన-పుణ్యాలకు మహత్వముందో, అలా జ్ఞాన మార్గములో స్మృతికి మహత్వముంది. స్మృతితో ఆత్మను సదా ఆరోగ్యవంతముగా, ఐశ్వర్యవంతముగా చేసుకోవాలి. అశరీరిగా ఉండే అభ్యాసము చేయాలి.

వరదానము:- కంబైండ్ రూపము యొక్క సేవ ద్వారా ఆత్మలను సమీప సంబంధములోకి తీసుకువచ్చే కంబైండ్ రూపధారీ భవ

కేవలం శబ్దం ద్వారా సేవ చేయడముతో ప్రజలు తయారవుతున్నారు. కానీ శబ్దానికి అతీతమైన స్థితిలో స్థితులై శబ్దములోకి రండి. అవ్యక్త స్థితి మరియు శబ్దం - ఈ కంబైండ్ రూపములోని సేవ వారసులను తయారుచేస్తుంది. శబ్దం ద్వారా ప్రభావితులయ్యే ఆత్మలు అనేక శబ్దాలను విని రావడం-వెళ్ళడం చేస్తారు. కానీ, కంబైండ్ రూపధారులుగా అయి ఈ కంబైండ్ రూపపు సేవ చేసినట్లయితే ఆ ఆత్మలపై ఏ రూపము యొక్క ప్రభావము పడదు.

స్లోగన్:- సాధనాల వెనుక అనంతమైన వైరాగ్య వృత్తి యొక్క సాధనను మర్జ్ అవ్వనివ్వకండి.

అవ్యక్త ప్రేరణలు

సదా హర్షితంగా ఉండేందుకు మీ నేచర్‌ను సరళంగా చేసుకోండి, సహనశీలురుగా అవ్వండి

సహనశీలత కల పిల్లలెవరైతే ఉన్నారో, వారు తమ సహనశీలతా శక్తితో ఎటువంటి కఠోర సంస్కారాలు కలవారినైనా, ఎటువంటి కఠిన కార్యాలనైనా శీతలముగా చేసేస్తారు మరియు సహజము చేసేస్తారు. సహనశీలతా గుణము కలవారు గంభీరముగా ఉంటారు మరియు లోతులలోకి వెళ్తారు. వారు ఎప్పుడూ గాభరాపడరు, లోతులలోకి వెళ్ళి సఫలతను ప్రాప్తి చేసుకుంటారు.

"మధురమైన పిల్లలూ - ఈ ప్రపంచములో నిష్కామ సేవను కేవలం ఒక్క తండ్రి మాత్రమే చేస్తారు, ఇకపోతే మీరు ఏవేవైతే కర్మలు చేస్తారో, వాటన్నింటికీ ఫలం తప్పకుండా లభిస్తుంది"

ప్రశ్న:- డ్రామానుసారముగా, పిల్లలైన మీకు సంతోషము కలిగించే ఏ విషయము, 100 శాతం నిశ్చితము?

జవాబు:- డ్రామానుసారముగా నిశ్చితము అన్నది ఏమిటంటే - కొత్త రాజధాని స్థాపనయ్యేదే ఉంది. శ్రీమతాన్ని అనుసరించి మేము మా కోసం మా రాజధానిని స్థాపన చేసుకుంటున్నాము అని పిల్లలైన మీకు సంతోషము ఉంది. ఈ పాత ప్రపంచము యొక్క వినాశనమైతే జరగాల్సిందే. పిల్లలైన మీరు ఎంతగా పురుషార్థము చేస్తారో, అంతటి ఉన్నత పదవి ప్రాప్తిస్తుంది.

పాట:- మిమ్ములిన్ పొంది మేము ప్రపంచాన్ని పొందాము...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. తండ్రి మహిమ ఏదైతే ఉందో, ఆ మహిమను స్వయంలో అలవరచుకోవాలి. తండ్రి సమానముగా మహిమా యోగ్యులుగా అవ్వాలి. పారలౌకిక తండ్రి నుండి పవిత్రత యొక్క వారసత్వాన్ని తీసుకోవాలి. పవిత్రముగా అవ్వడముతోనే స్వర్గ వారసత్వము లభిస్తుంది.
2. శ్రీమతాన్ని అనుసరిస్తూ తమ తనువు, మనసు, ధనముల ద్వారా ఒక్క ఆది సనాతన దేవీ-దేవతా ధర్మాన్ని స్థాపన చేయాలి.

వరదానము:- పాత సంస్కారాల రూపీ అస్థికలను సంపూర్ణ స్థితి రూపీ సాగరములో కలిపివేసే సమాన మరియు సంపూర్ణ భవ

బాబా సమానముగా మరియు సంపూర్ణముగా అయ్యేందుకు సృష్టి వినాశనానికి ముందే మీ బలహీనతలను మరియు లోపాలను సమాప్తము చేయండి. ఎటువంటి చిక్కుల యొక్క నామ-రూపాలు కూడా ఉండకూడదు. ఈ విధముగా మిమ్మల్ని మీరు ఉజ్వలముగా తయారుచేసుకోండి. ఏ విధముగా జన్మ పరివర్తన అయిన తర్వాత పాత జన్మ యొక్క విషయాలను మర్చిపోతారో, అలా పాత విషయాలను, పాత సంస్కారాలను భస్మము చేయండి. అస్థికలను కూడా సంపూర్ణ స్థితి రూపీ సాగరములో ముంచేయండి, అప్పుడు సమానమైన మరియు సంపూర్ణమైనవారు అని అంటారు.

స్లోగన్:- విస్తారాన్ని సారములో ఇమిడ్చివేసే ఇంద్రజాలాన్ని నేర్చుకున్నట్లయితే బాబా సమానముగా అయిపోతారు.

అవ్యక్త ప్రేరణలు

సదా హర్షితంగా ఉండేందుకు మీ నేచర్‌ను సరళంగా చేసుకోండి, సహనశీలురుగా అవ్వండి

సహనశీలత కలవారు బాహ్య వైబ్రేషన్లకే కాకుండా, మనసులో ఉత్పన్నమయ్యే సంకల్పాలను చూసి కూడా గాభరాపడరు. తమ సహనశీలతతో ఎదుర్కుంటారు మరియు ముఖము ద్వారా సదా సంతుష్టముగా మరియు ప్రసన్నచిత్తులుగా కనిపిస్తారు. వారి నయనాలలో మరియు హావభావాలలో ఎప్పుడూ అసంతుష్టత కనిపించదు. వారు సంతుష్టమణులుగా ఉన్న కారణముగా సదా హర్షితముగా ఉంటారు.

"మధురమైన పిల్లలూ - స్మృతి ద్వారా ఆత్మలోని చెత్తను తొలగించుకుంటూ వెళ్ళండి, ఆత్మ ఎప్పుడైతే పూర్తిగా పావనముగా అవుతుందో, అప్పుడు ఇంటికి వెళ్ళగలదు""

ప్రశ్న:- ఈ అంతిమ జన్మలో తండ్రి యొక్క ఏ డైరెక్షన్‌ను పాటించడములోనే పిల్లల కళ్యాణముంది?

జవాబు:- బాబా అంటారు - మధురమైన పిల్లలూ, ఈ అంతిమ జన్మలో తండ్రి నుండి పూర్తి వారసత్వాన్ని తీసుకోండి. బుద్ధిని బయట భ్రమించనివ్వకండి, విషాన్ని వదిలి అమృతాన్ని తాగండి. ఈ అంతిమ జన్మలోనే మీరు 63 జన్మల అలవాట్లను సమాప్తము చేసుకోవాలి. అందుకే, రాత్రింబవళ్ళు కృషి చేసి దేహీ-అభిమానులుగా అవ్వండి.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఈ ఒక్క జన్మలో 63 జన్మల పాత దేహాభిమానపు అలవాట్లను తొలగించుకునే శ్రమను చేయాలి. దేహీ-అభిమానులుగా అయి స్వర్గానికి యజమానులుగా అవ్వాలి.
2. ఈ వజ్రతుల్యమైన ఉత్తమ జన్మలో ఈ బుద్ధిని భ్రమించనివ్వకూడదు, సతోప్రధానముగా అవ్వాలి. అత్యాచారాలను సహించి తండ్రి నుండి పూర్తి వారసత్వాన్ని తీసుకోవాలి.

వరదానము:- సాకార బాబా సమానముగా తమ ప్రతి కర్మను స్మృతిచిహ్నముగా చేసుకునే ఆధారమూర్త మరియు ఉద్ధారమూర్త భవ

ఏ విధముగా సాకార బాబా తమ ప్రతి కర్మను స్మృతిచిహ్నముగా తయారుచేసుకున్నారో, అలా మీ ప్రతి కర్మ స్మృతిచిహ్నముగా ఎప్పుడు అవుతుందంటే, ఎప్పుడైతే స్వయాన్ని ఆధారమూర్తులుగా మరియు ఉద్ధారమూర్తులుగా భావిస్తూ నడుచుకుంటారో అప్పుడు. ఎవరైతే స్వయాన్ని విశ్వ పరివర్తనకు ఆధారమూర్తులుగా భావిస్తారో, వారి ప్రతి కర్మ ఉన్నతముగా ఉంటుంది మరియు ఎప్పుడైతే వృత్తి-దృష్టిలో సర్వుల కళ్యాణ భావన ఉంటుందో, అప్పుడు ప్రతి కర్మ శ్రేష్ఠముగా అయిపోతుంది. ఇటువంటి శ్రేష్ఠ కర్మలే స్మృతిచిహ్నాలుగా అవుతాయి.

స్లోగన్:- సత్యత యొక్క శక్తిని ధారణ చేయడానికి సహనశీలురుగా అవ్వండి.

అవ్యక్త ప్రేరణలు

సదా హర్షితంగా ఉండేందుకు మీ నేచర్‌ను సరళంగా చేసుకోండి, సహనశీలురుగా అవ్వండి

ఈ సహజయోగీ జీవితములో ఒకవేళ కష్టాలు అనుభవమైనట్లయితే ఇక సహజముగా ఎలా రాజ్యము చేస్తారు. ఇక్కడి సంస్కారాలనే అక్కడికి తీసుకువెళ్తారు. చూడండి, మీ స్మృతిచిహ్నముగా దేవతల చిత్రాలనేవైతే తయారుచేస్తారో వారి ముఖములో సరళతను తప్పకుండా చూపిస్తారు. కనుక ఎవరు ఎంత సహజ పురుషార్థులుగా ఉంటారో, అంతగానే వారు మనసాలో కూడా సరళముగా, వాచాలో కూడా సరళముగా, కర్మలలో కూడా సరళముగా ఉంటారు. వారినే ఫరిశ్తా అని అంటారు.

28-06-26 ప్రాతఃమురళి ఓంశాంతి "అవ్యక్తబాప్‌దాదా" రివైజ్-30-11-2010 మధువనం

"ప్రతి గంట 5 స్వరూపాల ఎక్సర్‌సైజ్ చేసి మనసును శక్తిశాలిగా చేసుకోండి, బాబాయే మీ ప్రపంచమైనప్పుడు మరి సంస్కారాలు కూడా బాబా వలె తయారుచేసుకోండి"

- ఈ రోజు బాప్‌దాదా ఒకే దేశానికి చెందిన పిల్లలందరినీ కలుసుకోవడానికి వచ్చారు. ఆ దేశము అందరి ఒరిజినల్ దేశము. బాప్‌దాదా కూడా పిల్లలందరినీ కలుసుకోవడానికి ఆ దేశము నుండే వచ్చారు.
- ఈ రోజు బాప్‌దాదా పిల్లలందరి స్వరూపాలను, విశేషముగా 5 స్వరూపాలను చూస్తున్నారు. అందుకే పంచముఖి బ్రహ్మా యొక్క గాయనము కూడా ఉంది. మొదటిది, అందరిదీ జ్యోతి స్వరూపము. రెండవది, దేవతా రూపము, మూడవ రూపము, మధ్యమములోని పూజ్యనీయ రూపము. నాల్గవది, బ్రాహ్మణ రూప సంగమవాసి, ఈ 5 రూపాలు ఎంత ప్రియమైనవి.
- ఈ రోజు బాప్‌దాదా మనసును ఏకరసంగా చేసుకునేందుకు ఎక్సర్‌సైజ్‌ను నేర్పిస్తున్నారు. రోజంతటిలో ఈ 5 రూపాల ఎక్సర్‌సైజ్‌ను చేయండి మరియు అనుభవం చేయండి. ఏ రూపాన్ని అయితే తలుచుకుంటారో, ఆ రూపాన్ని మనసులో అనుభవం చేయండి.
- ప్రతి గంటలో 5 సెకండులు ఈ డ్రిల్ చేయండి. ఒకవేళ 5 సెకండులు కాకపోతే 5 నిమిషాలు చేయండి. ప్రతి రూపాన్ని ఎదురుగా తెచ్చుకోండి, అనుభవం చేయండి. మనసును ఈ ఆత్మిక ఎక్సర్‌సైజ్‌లో బిజీ చేసినట్లయితే మనసు ఎక్సర్‌సైజ్‌తో చక్కగా ఉంటుంది.
- ఎంతగా సమయము ముందుకు వెళ్తూ ఉంటుందో, దాని అనుసారముగా ఒక్క సెకండులో స్టాప్ పెట్టవలసి ఉంటుంది. విశ్వాన్ని పరివర్తన చేయాలి అన్నప్పుడు ముందుగా మీ మనసును ఎంతగా శక్తిశాలిగా చేసుకోండి అంటే, ఏ సమయములో ఏ సంకల్పము చేయాలనుకుంటే ఆ సంకల్పమునే మనసు చేయగలగాలి.

వరదానము:- త్యాగము, తపస్య ద్వారా సేవలో సఫలతను ప్రాప్తి చేసుకునే సర్వుల కళ్యాణకారీ భవ

ఏ విధంగా స్థూలమైన అగ్ని దూరం నుండే తన శక్తిని అనుభవం చేయిస్తుందో, అలా మీ తపస్య మరియు త్యాగం యొక్క ప్రకాశం దూరం నుండే సర్వులను ఆకర్షితం చేయాలి. సేవాధారులతోపాటుగా త్యాగులుగా, తపస్వీమూర్తులుగా కూడా అవ్వండి, అప్పుడు సేవ యొక్క ప్రత్యక్షఫలం కనిపిస్తుంది. త్యాగులు అనగా ఎటువంటి పాత సంకల్పాలు మరియు సంస్కారాలు కనిపించకూడదు. తపస్వీ అనగా బుద్ధి యొక్క స్మృతి మరియు దృష్టి ద్వారా ఆత్మిక స్వరూపం తప్ప ఇంకేమీ కనిపించకూడదు. ఏ సంకల్పాలు కలిగినా, అందులో ప్రతి ఆత్మ యొక్క కళ్యాణం ఇమిడి ఉండాలి, అప్పుడు సర్వుల కళ్యాణకారులు అని అంటారు.

స్లోగన్:- దేహభానము నుండి అతీతముగా వెళ్ళేందుకు చిత్రాన్ని చూడకుండా చైతన్యమును మరియు చరిత్రను చూడండి.

అవ్యక్త ప్రేరణలు

సదా హర్షితంగా ఉండేందుకు మీ నేచర్‌ను సరళంగా చేసుకోండి, సహనశీలురుగా అవ్వండి

మీరందరూ మాస్టర్ విశ్వ నిర్మాతలు. ఈ స్మృతి ద్వారా నిర్మానతా గుణము సహజముగా వచ్చేస్తుంది మరియు ఎక్కడైతే నిర్మానత అనగా సరళత నేచురల్ రూపములో ఉంటుందో, అక్కడికి ఇతర గుణాలు కూడా ఆటోమేటిక్‌గా వచ్చేస్తాయి. కనుక సదా ఈ స్మృతి స్వరూపములో స్థితులై ఉంటూ ప్రతి సంకల్పాన్ని మరియు కర్మను చేయండి. అప్పుడిక ఈ చిన్న-చిన్న విషయాలేవైతే ఎదిరించేందుకు వస్తాయో, అవి ఎలా అనుభవమవుతాయంటే, ఎవరైనా వృద్ధాప్యములో ఉన్నవారి ముందు చిన్న-చిన్న పిల్లలు బాల్యపు ఆటలు ఆడినట్లుగా అనిపిస్తాయి. వారిపై వాటి ప్రభావమేమీ పడదు.